సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 11 : యాదాద్రి బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ప్రభుత్వం తరపున వెళ్లిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కుని నేలపై కూర్చుబెట్టిన విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మాణిక్యంరాజు మాట్లాడుతూ యాదాద్రి ఉత్సవాల్లో సీఎంతోపాటు మంత్రులు కుర్చీలపై కూర్చొని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కింద కూర్చోబెట్టి అవమానించడం అగ్రకుల దురహంకారానికి నిదర్శనం అన్నారు. ఈ ఘటనను బాధ్యులైన టెంపుల్ ఈవోపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ ఘటనను తీవ్రంగాఖ ండించాలనిపిలు పునిచ్చారు.

కోస్గిలో..

కోస్గి, మార్చి 11 : కాంగ్రెస్ పాలన నాటి నుంచి నేటి వరకు దళితులపై వివక్షకు చూపిస్తున్నారని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ ఆరోపించారు. సోమవారం కోస్గిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదాద్రిలో నిర్వహించిన నర్సింహస్వామి పూజా సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కింద కూర్చోబెట్టి తీవ్రంగా అవమానించారన్నారు. ఏ హోదాతో ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సతీమణి పైన కూర్చుంటుంది, అలాగే ఏ ప్రోటో కాల్‌తో మంత్రులుపైన కూర్చొని ఉపముఖ్యమంత్రిని కింద కూ ర్చోబెట్టారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని రెడ్డి పాలనలో దళితులకు గౌరవం దక్కదని మరోసారి రుజువైందన్నారు. ఇంతటి వివక్షకు గురి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి దళితులు తగిన గుణపాఠం చెప్పాలని, దళితులను అవమానపరుస్తున్న ఘటనలను ప్రతిఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు.

పీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

ఈశ్వర్‌కుమార్‌ను అభినందిస్తున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, మార్చి 11 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఈశ్వర్‌కుమార్ డాక్టరేట్ పట్టాను పట్నాయక్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ఒడిశా నుంచి అందుకున్నారు. 2016లో ఒడిశా రాష్ట్రంలోని బిజూ పట్నాయక్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీలో నిరంజన్ పాత్రు పర్యవేక్షణలో సుదీర్ఘకాలం 'ఫార్ములేష న్ అండ్ ఆప్టిమిజషన్ ఆఫ్ ఏతోసోమాల్ ట్రాన్స్‌డర్మల్ పటాచెస్ కంటైనింగ్ దులోక్సటీస్ అండ్ గ్లిమెపేరైడ్' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. సోమవారం వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్‌తోపాటు పలువురు అధ్యాపకులు ఈశ్వర్‌కుమార్‌కు ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన వారిలో ఇన్‌చార్జి వీసీ మధుసూదన్‌రెడ్డి, ప్రొఫెసర్లు నాగభూషణం, బీఎస్ రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ప్రభాకర్‌రెడ్డితోపాటు పలువురు అధ్యాపకులు ఉన్నారు.

లెప్రసీ సర్వేను బహిష్కరించి ఆరోగ్య కార్యకర్తలు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 11 : లెప్రసీ సర్వేను ఆరోగ్య కార్యకర్తలు బహిష్కరించి సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఐడీవోసీ కార్యాలయ భవనంలో ఒకవైపు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమం, ఇంకోవైపు ఆశ వర్కర్ల ఆందోళనతో కలెక్టరేట్‌లో ఉద్ధృత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆశ వర్కర్లను లెప్రెసీ, టీబీ, ఓఆర్ఎస్ సర్వేతో పాటు ఎన్నికల విధుల్లోనూ, పరీక్షల సందర్భంగా కేంద్రాల ముందు ఆశ వర్కర్లను నియమించుకొని వారికి పారితోషికాలు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఆశ కార్యకర్తలతో వెట్టి చాకిరి చేయించుకోవడం, సంబంధం లేని పనులు చేయిస్తూ చేసిన పనులకు పారితోషికాలు ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. తక్షణమే 2014 నుంచి లెప్రెసీ సర్వే, టీబీ, పలు సర్వేల విధులకు సంబంధిచిన నిధులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం లెప్రసీ సర్వేను బహిష్కరించినట్లు వారు డీఎంహెచ్‌వో ఏవో కొమలయ్య, లెప్రసీ ఆఫీసర్ జరీనా బేగానికి వేర్వేరుగా వినతి పత్రాలు ఇచ్చారు.

వివరాలు నమోదు చేసుకోవాలి

నారాయణపేట, మార్చి 11 : జిల్లాలోని నేత కార్మికులు, అనుబంధ కార్మికులు తమ వివరాలను టీ నేతన్న యాప్‌లో నమోదు చేసుకోవాలని చేనేత అండ్ జౌళి శాఖ సహాయ సంచాలకుడు బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. నేత కార్మికులు వృద్ధాప్యం కారణంగా మరణించడం, ఇతర వృత్తులలోకి వెళ్లిపోవడం వలన త్వరితగతిన ఎన్ని మగ్గాలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకునేందుకు టీ నేతన్న యాప్‌లో వివరాలు ఉపయోగపడతాయన్నారు. నేతన్నకు చేయూత, యార్న్ సబ్సిడీ, నేతన్న బీమా పథకాలు అమలు కావాలంటే ప్రతి నేత కార్మికుడు తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

బహిరంగ ప్రకటన
నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chawan Shankar S/o Chawan Kishan, age 45 years, Occ: Business, R/o H.No.11-18-3810, Kusibugga Village, Warangal Mandal & Dist., **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing plot No.35, admeasuring 300.00 Sq.Yrds., out of Sy.No.3, situated at GSS Colony, Kammath pulimamidi Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under, **East:** 15 Ft. Road, **West:** 15 Ft. Road., **North:** 15 Ft. Road., **South:** 15 Ft. Road.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

స్థలం పరిశీలన

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మార్చి 11 : రైల్వే శాఖలో రైలు వెళ్లే మార్గంలో ప్రమాదాలు జరగకుండా అనేక చోట్లా గేట్లు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో కాపలాలేని గేట్లులేని దగ్గర అక్కడక్కడా ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంట్లో భాగంగా గేట్లు లేని దగ్గర దారిని మూసివేసి గేటు ఉన్న దారిలోనుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గేట్ల స్థానంలో అండర్ పాసింగ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి గేట్లను మూసివేస్తున్నారు. దీంట్లో భాగంగా వెంకటగిరి గ్రామ సమీపంలోని 83వ గేటు స్థానంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగా సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డీవో నవీన్‌కుమార్, తాసీల్దార్ ఎల్లన్న, ఆర్‌అండ్‌బీ డీఈ సంధ్య వెంకటగిరి గ్రామం సందర్శించి అండర్‌పాసింగ్ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు. ఆ స్థలంలో భూములు ఉన్న రైతులతో మాట్లాడారు. స్థలానికి నష్టపరిహారం కావాలన్న రైతుల విన్నపాలను ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

బహిరంగ ప్రకటన
నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు B. Ramesh S/o B. Balaswamy, age 35 years, Occ: Agri., R/o H.No.15-109, Nethaji Nagar, Makthal town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** B. Ramesh S/o B. Balaswamy, age 35 years, Occ: Agri., R/o H.No.15-109, Nethaji Nagar, Makthal town & Mandal, Narayanpet Dist., **Co-Borrower/ Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing plot No.339, admeasuring 150.00 Sq.Yrds., out of Sy.No.934/A/A, situated in block No.23, at Shanthi Nagar, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.340, **West:** 20 Ft. Road **North:** 20 Ft. Road, **South:** Plot No.344.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Jayasree @ Jayashree Sagaji Koli W/o Sahadev @ Sagaji Koli, age 49 years, Occ: Housewife, R/o H.No.2-179, Anampalli Street, Makthal Vil., Makthal Mandal, Narayanpet Dist., Presently R/o Kalyan peth, Junnar, Pune, Maharastra. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing plot No.14, admeasuring 200.00 Sq.Yrds., out of Sy.No.47/a, situated at Hanuman Nagar Colony, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under, **East:** 36 Ft. wide road, **West:** Plot No.13, **North:** Plot No.5, **South:** Plot No.23.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

పొష్టికాహారంపై అవగాహన

దామరగిద్ద, మార్చి 11 : మండలంలోని క్యాతన్‌పల్లి అంగన్‌వాడీ సెక్టారల్లో సోమవారం పౌష్టికాహారంపై (పోషణ పక్షం) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ చిన్న పిల్లలు, గర్భిణులు పోషకాలు ఉండే పదార్థాలను తీసుకోవాలని సూచించారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS06UC-2552	MAHINDRA 475 DI	2017

పై వాహనం తేదీ: 12-03-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 Ziauddin Mohd 9949237303

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

నారాయణపేట టౌన్ : అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 11 : ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో ఒక రిద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, అటెండర్లు తప్ప మిగతా ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో కార్యాలయంలోని హాజరు రిజిస్టర్, బయోమెట్రిక్ యంత్రాన్ని పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరు లిస్టును ప్రింట్ తీసి తనకు పంపించాలని ఉద్యోగిని ఆదేశించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయానికి సమయానికి హాజరుకాని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి రెండురోజుల వేతనాన్ని నిలిపి వేయాలన్నారు. అన్ని విభాగాలను పరిశీలించి ఎవరెవరు ఏఏ విధులు పరిశీలిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ఈనెల 13వరకు సెలవు పెట్టినట్లు సిబ్బంది తెలిపారు.

ఆర్‌టీఐ దరఖాస్తులను పరిష్కరించాలి

ఆర్‌టీఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌ను అప్‌డేట్ చేయాలని, ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలకు నిర్వహించినా ఆయా కార్యక్రమాల ఫొటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులకు ఎపిక్ కార్డులు అందజేయాలన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుల కోసం ఆన్‌లైన్‌లో వారంలోపు వివరాలు నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఏవో నర్సింగరావుతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నారాయణపేటరూరల్, మార్చి11 : ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతగా జరిగాయి. ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షకు సెట్ నెంబర్ ఏ ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. మొత్తం 4,402 మంది జనరల్ విద్యార్థులకు గానూ 4,188 మంది హాజరుకాగా 214 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌లో 607మంది విద్యార్థులకు గానూ 577మంది హాజరుకాగా 30మంది గైర్హాజరైనట్లు పరీక్షల కన్వీనర్ సుదర్శన్‌రావు తెలిపారు. పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీ చేశారు. అదేవిధంగా డీఈసీ బృందం మాగనూర్, నారాయణపేటలో, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం మరికల్‌లో, సిట్టింగ్ స్క్వాడ్ బృందం మక్తల్, దామర్‌గిద్దలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

పాలమూరు, మార్చి 11 : మారుతున్న విద్యావ్యవస్థలో ఎన్ఈపీ 2020 ప్రకారం పరిశోధనల నైపుణ్యాలను పెంచుకోవాలని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌పై ఒక రోజు కెపాసిటీ బిల్డింగ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పశువులకు టీకాలు వేయించాలి

నర్వ, మార్చి11 : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా విధిగా టీకాలు వేయించాలని పశువైద్యాధికారి అశోక్ సూచించారు. సోమవారం నర్వ మండలంలోని పాతర్‌చేడ్, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మంగళవారం నర్వ, ఉందేకోడ్ గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయిలో మక్తల్ విద్యార్థుల సత్తా

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

మక్తల్ టౌన్, మార్చి 11: రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో మక్తల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 9,10 తేదీల్లో మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగిన ఎనిమిదో తెలంగాణ రాష్ట్ర మౌంటెన్ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నారాయణపేట జిల్లా నుంచి మొదటిసారిగా 6మంది బాలబాలికలు పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. 14ఏండ్ల లోపు బాలుర విభాగంలో సైక్లింగ్ పోటీల్లో వినయ్‌కుమార్ ఏడో స్థానంలో, శ్రీచాతుర్య తొమ్మిదో స్థానంలో, అబ్దుల్ రెహమాన్ 20వ స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో అక్షర 12వ స్థానం, మహేశ్వరి 15వ స్థానం నిలిచారన్నారు. 16 ఏండ్లలోపు బాలల విభాగంలో 15కిలోమీటర్ల సైక్లింగ్ పోటీల్లో డీ చక్రవర్తి 11వ స్థానంలో నిలిచినట్లు ఆయన వివరించారు. వీరు తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయకాంతరావు, మెదక్ జిల్లా అధ్యక్షుడు జానకీరాం, అబ్జర్వర్ మనోహర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు తెలిపారు.

పాలమూరుకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నర్వ, మార్చి11: మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం సోమవారం ఏనుగొండలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్వ మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మహబూబ్‌నగర్‌కు తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ జ్యోతికిరణ్‌ప్రకాశ్‌రెడ్డి, వైస్ఎంపీపీ వీణావతీశంకర్, కార్యకర్తలు ఉన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, మార్చి 11 : దేవరదద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు మహబూబ్‌నగర్‌లో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సోమవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంతోపాటు, కౌకుంట్ల, చిన్నచింతకుంట, కొత్తకోట, మదనాపూర్, అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు, భూత్పూర్, కొత్తకోట మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు మహబూబ్‌నగర్‌కు తరలివెళ్లారు.

మరికల్,ధన్వాడ మండలాల్లో..

మరికల్/ధన్వాడ, మార్చి 11 : మహబుబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, నాయకులు సోమవారం మహబూబ్‌నగర్‌లోని జేజేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి మరికల్, ధన్వాడ మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు బారీగా తరలివెళ్లారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయా మండలాల నాయకులు పిలుపునిచ్చారు.

బాలానగర్, రాజాపూర్ మండలాల్లో..

బాలానగర్/ రాజాపూర్, మార్చి 11 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ పంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత్త స్థాయి సమావేశానికి సోమవారం బాలానగర్, రాజాపూర్ మండల నాయకులు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపుమేరకు వివిధ గ్రామాల బీఆర్ఎస్, యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బాలానగర్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, యూత్ వింగ్ మండల అధ్యక్షుడు సుప్ప ప్రకాశ్, రాజాపూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, యూత్ వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాలయ్య , రామకృష్ణ, శ్రీకాంత్, యాదిగిరి, విజయ్‌కుమార్, శ్రీనునాయక్, శ్రీనివాస్, ఉన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, మార్చి11 : జిల్లా కేంద్రంలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్దెత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని రెండో సారి గెలిపించుకుంటామని తెలిపారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌రెడ్డిని స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిపించుకుంటామన్నారు. తరలివెళ్లిన వారిలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మండలాధ్యక్షులు నర్సింహాలు, వైస్ ఎంపీపీ అనంతయ్య, నాయకులు మధుసూదన్‌రెడ్డి, చెన్నయ్య, ప్రతాప్, గోపాల్‌గౌడ్, యాదయ్య, సత్యం, అబ్దుల్లా, నవనీతరావు, మెండె శ్రీను, గోపాల్, రాజ్‌కుమార్ ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

బయోమెట్రిక్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

జడ్చర్లటౌన్, మార్చి 11 : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్లను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీకెమెరాలు, బయోమెట్రిక్ విధానం అమలు చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీకెమెరాలు, బయోమెట్రిక్ విధానం పెట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సోమవారం జడ్చర్లలోని సీడీపీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడారు. అంగన్‌వాడీ వ్యవస్థ వచ్చి 48 ఏండ్లు గడుస్తున్నా నేటికి 60శాతం కేంద్రాలకు పక్కాభవనాలు లేవని, 90శాతం అంగన్‌వాడీ కేంద్రాల్లో డబుల్ సిలిండర్లు లేవన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు లేవన్నారు. పెరుగుతున్న ధరలతో మెస్ చార్జీలు సరిపోక అంగన్‌వాడీ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై సర్వేల పేరిట బయట తిరిగే అంగన్‌వాడీ ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం పెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. బయోమెట్రిక్‌పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ మంగళవారం అన్ని కలెక్టరేట్‌ల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్లు జడ్చర్ల సీడీపీవోకు ఓ వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సరోజ, ప్రభావతి, రాజ్యలక్ష్మి, మహేశ్వరి, కమలా, పద్మ, విమలమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

మండల వనరుల కేంద్రానికి చేరుకున్న రాగి జావా

రాగి జావా ప్యాకెట్లను అందజేస్తున్న సీఆర్‌పీ కృష్ణయ్య

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

మాగనూరు, మార్చి 11: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కేసీఆర్ ప్రభుత్వం బ్రేక్ ఫాస్ట్‌గా ఎంతో సూక్ష్మ పోషకాలతో కూడిన పిల్లల్లో రక్తహీనతను నివారించేందుకు రాగి జావా అందించేందుకు చర్యలు తీసుకుంది. అయితే రెండు నెలల నుంచి మాగనూర్ ఉమ్మడి మండలంలో ఏ ఒక్క పాఠశాలలో కూడా రాగి జావా ప్యాకెట్ల పంపిణీ చేయకపోవడంతో ఆదివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో' పాఠశాలలకు అందని రాగి జావ' అనే పేరుతో వార్త రావడంతో స్పందించిన సంబంధిత అధికారులు సోమవారం మాగనూరు మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రానికి 350 రాగి పిండి ప్యాకెట్లు, అలాగే 350 రాగి బెల్లం ప్యాకెట్లు అందజేశారు. వీటిని వెంటనే మండలకేంద్రంలోని పాఠశాలలకు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లోని అన్ని పాఠశాలలకు కూడా త్వరలో పం పిణీ చేస్తామని సీఆర్పీ కృష్ణయ్య తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మూసాపేట, మార్చి 11 : పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సూచించారు. మూసాపేట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పర్యవేక్షించారు. అదేవిధంగా విద్యార్థులు గతంలో రాసిన పరీక్ష పత్రాలను పరిశీలించారు. మూసాపేట పాఠశాల పేరు గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రేడ్ సాధించి మంచి గుర్తింపు పొందించిందని, ఈ సంవత్సరం కూ డా విద్యార్థులు ఇష్టంతో చదవి పాఠశాలకు మరింత మం చి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తమ ఫలితా లు సాధించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

లక్ష్మీచెన్నకేశవస్వామి హుండీ లెక్కింపు

జడ్చర్ల, మార్చి 11 జడ్చర్ల మండలంలోని గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ హుండీ ఆదాయం రూ. 14,80,399వచ్చింది. గంగాపూర్ లక్ష్మీ చెన్నకేశవస్వామి